సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

సమష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన

పారిశ్రామిక, పని ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్ ■ అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

హనుమకొండ, జూలై 18 : అధికారులు, స్వచ్ఛంద సంస్థల సమష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా పిలుపునిచ్చారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్, స్పెషల్ డ్రైవ్‌పై గురువారం కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమాధికారి మధురిమ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరకాల, హనుమకొండ, కాజీపేట పరిధిలోని షాపులు, పారిశ్రామిక, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్, చైల్డ్ హెల్ప్ లైన్, స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పేర్కొన్నారు. 14 సంవత్సరాల్లోపు బాలబాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని, 18 సంవత్సరాల్లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రెస్క్యూ చేసిన చిన్నారులను కమిటీ ముందు ప్రవేశపెట్టి పునరావాసం కల్పించాలని బాలల సంక్షేమ సమితి చైర్మన్ అనిల్‌చందర్‌రావు అన్నారు. స్పెషల్ డ్రైవ్ విజయవంతానికి రోజు వారీ నివేదికలు కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో సేకరించి పోలీస్ శాఖకు అందజేయాలని జిల్లా సంక్షేమాధికారి మధురిమ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్సీఎల్పీ డైరెక్టర్ బుర్ర అశోక్ కుమార్, సభ్యులు కజాంపురం దామోదర్, సందసాని రాజేంద్రప్రసాద్, డాక్టర్ పరికి సుధాకర్, డీఎంహెచ్‌వో సాంబశివరావు, ఐసీపీఎస్ ఇన్‌చార్జి అధికారి ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, ఇన్‌స్పెక్టర్లు వెంకన్న, సంజీవరావు, సతీశ్, ఫసియుద్దీన్, మౌనిక, సునీత, విజయ్ కుమార్, మాధవి పాల్గొన్నారు.

ఆత్మకూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే రేవూరి

ఆత్మకూరు/పరకాల/శాయంపేట/సుబేదారి/మడికొండ, జూలై 18 : ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో, శాయంపేట మండలకేంద్రంలో ఎమ్మెల్యే స్వయంగా బైక్ నడుపుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆత్మకూరు మండల కేంద్రంలో పటాకులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. శాయంపేట బస్టాండ్ సెంటర్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. పరకాల పట్టణంలోని రైతు వేదిక భవనంలో జరిగిన సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ.. మూడు విడుతల్లో రైతు రుణమాఫీ చేయబోతున్నామన్నారు. అలాగే హనుమకొండ నక్కలగుట్టలోని ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయం ముందు టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు కేక్ కట్ చేసి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రుణమాఫీ ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 57,129 మంది రైతులకు రూ.246.61 కోట్ల రుణమాఫీ వర్తించిందన్నారు. జిల్లాలోని ఆయా మండలాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, బ్యాంకు సీఈవో వజీర్ సుల్తాన్, మండలాధ్యక్షుడు కమలాపురం రమేశ్, మాజీ ఎంపీపీ బీరం సునంద–సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, ఏడీఏ రవీందర్, ఎంపీడీవో ఫణిచంద్ర, ఏవో గంగాజమున పాల్గొన్నారు. అలాగే, మడికొండలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమానికి కలెక్టర్ ప్రావీణ్య, రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏవో శ్రీధర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, మెట్టుగుట్ట చైర్మన్ రఘుచందర్, నాయకులు బైరిలింగం తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు రైతు వేదిక సీఎం ప్రోగ్రాంలో రైతులు లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

ఐనవోలులో రైతులు లేక వెలవెల..

ఐనవోలు, జూలై 18 : మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సమ్మెట మహేందర్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన రైతు రుణమాఫీ కార్యక్రమం రైతులు లేక వెలవెలబోయింది. రైతులకు బదులుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రావడం తో పార్టీ సభను తలపించింది. అలాగే మండలంలోని 11 గ్రామాలు నందనం సొసైటీలో ఉన్న గ్రామాలే. అయితే ప్రభుత్వ అధికారిక కార్యక్రమమైనా నందనం సొసైటీ డైరెక్టర్లుకు వ్యవసాయ శాఖ అధికారులు కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని వైస్ చైర్మన్ చందర్‌రావు ఆరోపించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

ఐటీఐలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

హనుమకొండ చౌరస్తా, జూలై 18 జిల్లాలోని ఐటీఐ కాలేజీల్లో రెండో విడుత ప్రవేశాలకు దరఖాస్తుల గడువును ఈ నెల 21 తేదీ వరకు పొడిగించినట్లు హనుమకొండ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ సక్రు ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్ సెక్రటేరియల్ అసిస్టెంట్, వెల్డర్, ఒక సంవత్సరం కోర్సులు, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, రిఫ్రిజిరేషన్ డిజైనింగ్ టెక్నీషియన్ రెండు సంవత్సరాల కోర్సులకు అభ్యర్థులు http://iti.telangana. gov. inలో మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇందులో 10 శాతం సీట్లు ఐఎంసీ ఫీజు పేమెంట్ సీట్లు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

బల్దియాలో బదిలీల కౌన్సెలింగ్

- జూనియర్ అసిస్టెంట్ నుంచి అటెండర్ వరకు..
- పారదర్శకంగా ట్రాన్స్‌ఫర్లు : కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, జూలై 18 : మహా నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉద్యోగుల బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. గురువారం కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, డీఎంహెచ్‌వో సాంబశివరావు, డీఆర్‌వో గణేశ్, బల్దియా అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి జూనియర్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, అటెండర్లు, పారిశుధ్య కార్మికులకు బదిలీల కౌన్సెలింగ్ చేశారు. ఇప్పటికే సీనియర్ అసిస్టెంట్లు, జేపీవో, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లకు మున్సిపల్ ఆర్డీ కార్యాలయంలో కౌన్సెలింగ్ పూర్తి చేశారు. టౌన్ ప్లానింగ్ విభాగంలోని టీపీఎస్, సిటి ప్లానర్, డిప్యూటీ సిటీ ప్లానర్ అధికారులకు హైదరాబాద్‌లోని సీడీఎంఏ కార్యాలయం, ఇంజినీరింగ్ విభాగంలో ఎస్ఈ, ఈఈ, డీఈ, ఏఈలకు ఈఎన్‌సీ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ నెల 19 వరకు ఈ ప్రక్రియను పూర్తి చేసి 20న బదిలీల ఉత్తర్వులు జారీ చేయనున్నారు.

తొలిసారి పారిశుధ్య కార్మికులకు..

తొలిసారి పారిశుధ్య కార్మికులకు బదిలీల ప్రక్రియను చేపట్టారు. నాలుగో తరగతి ఉద్యోగులైన పారిశుధ్య కార్మికులు, అటెండర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బల్దియాలో 202 మంది ఉండగా, 197 మంది కౌన్సెలింగ్‌కు అర్హులుగా ఉన్నారు. అయితే వీరిలో చాలామంది రిటైర్‌మెంట్‌కు దగ్గరలో ఉండడంతో కార్మికులు బదిలీలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, హనుమకొండ ప్రాంతానికి చెందిన కార్మికురాలు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ బదిలీ కార్మికుల స్కీం కింద కుటుంబ సభ్యుడిని పనిలో పెట్టారు. ఇప్పుడు అసలు ఉద్యోగి కౌన్సెలింగ్ రావాలని అధికారులు ఆదేశాలు ఇవ్వడంతో సదరు కార్మికురాలు అంబులెన్స్‌లో వచ్చి కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. బదిలీ కార్మికుల స్కీంలో చాలామంది తమ కుటుంబ సభ్యులను పనిలో పెట్టారు. ప్రస్తుత కౌన్సెలింగ్‌కు వాకర్స్, చేతి కర్రలతో హాజరయ్యారు.

కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, అధికారులు

పారదర్శకంగా బదిలీల ప్రక్రియ..

బల్దియా ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తున్నామని బదిలీ కమిటీ కన్వీనర్, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. సమర్థవంతంగా ఉద్యోగుల బదిలీ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు సంతోష్ కుమార్, శ్యామ్, బల్దియా సూపరింటెండెంట్లు రావుల ఆనంద్, బాకం సంతోషష్ కుమార్, రామకృష్ణ, వైద్యులు పట్టా మహేందర్, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు అప్రెంటిస్‌షిప్ జాబ్ మేళా

హనుమకొండ చౌరస్తా, జూలై 18 : ఇంటర్ ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణులైన (2021 మార్చి నుంచి 2024 మార్చి వరకు) విద్యార్థులకు హనుమకొండలోని ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కాలేజీలో శుక్రవారం అప్రెంటిస్‌షిప్ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా వృత్తి విద్యాధికారి గోపాల్ తెలిపారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్, రెండు సెట్ల జిరాక్స్ కాపీలు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, బయోడేటాతో హాజరు కావాలన్నారు. సెలక్ట్ అయిన విద్యార్థులకు నెలకు రూ.7 వేల చొప్పున ఆర్డీఏస్డీఈ ఉపకార వేతనంగా చెల్లిస్తారని, ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పారామెడికల్ కోర్సులు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంజినీరింగ్, కామర్స్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాల కోసం 868841698 లో సంప్రదించాలన్నారు.

అటవీ శాఖలో బదిలీలు

హనుమకొండ, జూలై 18 : భద్రాద్రి కొత్తగూడెం జోన్ పరిధిలోని అటవీ శాఖ ఉద్యోగులకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ జోన్ పరిధిలో హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఉన్నాయి. అటవీ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం సుబేదారిలోని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (సీసీఎఫ్) కార్యాలయంలో మొత్తం 106 మందికి ఆప్షన్ల ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించారు. వీరిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్స్ 27 మంది, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు 53 మంది, మినిస్టీరియల్ స్టాఫ్ నుంచి ఏడుగురు సూపరింటెండెంట్స్, 19 మంది సీనియర్ అసిస్టెంట్లు ఉన్నారు. ఈ కౌన్సెలింగ్ ప్రక్రియ సీసీఎఫ్ భీమానాయక్, హనుమకొండ, వరంగల్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ శాఖాధికారుల ఆధ్వర్యంలో జరిగింది. వీరికి త్వరలో బదిలీల ఉత్తర్వులు అందజేయనున్నారు.

గ్రామాల్లో శానిటేషన్ పనులు చేపట్టాలి

కమలాపూర్, జులై 18 : వర్షాకాలం కావడంతో గ్రామాల్లో శానిటేషన్ పనులు చేపట్టాలని మండల అభివృద్ధి అధికారి బాబు అన్నారు. గురువారం మండలంలోని శ్రీరాములపల్లి, గూనిపర్తి, మాధన్నపేట గ్రామాల్లో డ్రైనేజీలు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించారు. ఆయన వెంట ఏపీవో రమేశ్, జీపీ సిబ్బంది ఉన్నారు.

ఈజేహెచ్‌ఎస్ వైద్యానికి బయటి వారు..

హనుమకొండ చౌరస్తా, జూలై 18 : ఎంప్లాయిస్ అండ్ జర్నలిస్టు హెల్త్ స్కీం(ఈజేహెచ్‌ఎస్)లో కార్డుదారులు వైద్యం కోసం బయటి వారిని తీసుకువస్తుండడంపై సిబ్బంది మండిపడుతున్నారు. ఉద్యోగులు, జర్నలిస్టులు, పెన్షనర్ల కోసం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి(జీఎంహెచ్) ఆవరణలో ఏర్పాటు చేసిన ఈజేహెచ్‌ఎస్‌లో కొందరు వైద్యం కోసం కుటుంబ సభ్యులను కాకుండా బయటికి వారిని తీసుకెళ్తుండడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందులో ఉద్యోగులు, జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఉచిత కన్సల్టేషన్‌తో పాటు రక్త పరీక్షలు, స్కానింగ్ చేస్తుంటారు. కొందరు కార్డుదారులు తల్లి, భార్య అని చెప్పి ఇతరులను తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయిస్తుండగా అసలు నిజం బయటపడింది. సిబ్బంది నిలదీయడంతో తమ కుటుంబ సభ్యులేనని దబాయిస్తున్నారని, ఇలాంటి ఘటనలు ప్రతిరోజూ జరుగుతున్నాయని సిబ్బం ది వాపోయారు. దీంతో వైద్యం కోసం వచ్చేవారి ఫొటోను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అనుమతిస్తున్నట్లు సిబ్బంది తెలిపారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు దంపతులు

బలాకా మాతగా భద్రకాళి

వరంగల్, జూలై 18 : భద్రకాళీ శాకంబరీ నవరాత్రోత్సవాల్లో భాగంగా పదమూడో రోజు అమ్మవారిని బలాకా క్రమంలో అలంకరించారు. బుధవారం నిత్యాహ్నికం పూర్తి చేసిన అనంతరం కాళీ క్రమం అనుసరించి ఉదయం ఇచ్ఛాశక్తిని బలాకా మాత, షోడాష క్రమాన్ని అనుసరించి సాయంత్రం జ్ఞానశక్తిని విజయా క్రమంలో అలంకరించి పూజలు చేశారు. భద్రకాళీ అమ్మవారిని రాజ్యసభ మాజీ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీ కాంతారావు దంపతులు, భక్తులు దర్శించుకున్నారు.

ఉపాధ్యాయురాలికి షోకాజ్ నోటీసు

హనుమకొండ చౌరస్తా, జూలై 18 : హనుమకొండ వడ్డేపల్లి ప్రైమరీ ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులురాలు ఆసియా సిద్ధిఖీకి జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి షోకాజ్ నోటీసు అందజేశారు. గురువారం కలెక్టర్ ప్రావీణ్య, డీఈవో పాఠశాలను సందర్శించారు. కాగా, ఉపాధ్యాయురాలు విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో డీఈవో షోకాజ్ నోటీసులు అందజేశారు. వారం రోజుల్లో వివరణ ఇవ్వాలన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఇతర జిల్లాలకు బదిలీ చేయొద్దు

హనుమకొండ, జూలై 18 : గ్రేటర్‌లో పనిచేస్తున్న సఫాయి కార్మికులు, జవాన్లు, ఇతర కార్మికులను ఇతర జిల్లాలకు బదిలీ చేయొద్దని మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం, టీఎంఎంఆర్, ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మున్సిపాలిటీ ఉద్యోగ ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి చేసింది. గురువారం కలెక్టర్ ప్రావీణ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల భిక్షపతి, గౌరవ అధ్యక్షుడు వేల్పుల ధర్మరాజు, ఏఐటీయూసీ అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను మరో జిల్లాకు బదిలీ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల సంఘం అధ్యక్షుడు మున్నంగి రఘు, బాబు, మద్దెల శ్రీనివాస్, మూర్తి రాజు పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌ను మార్చాలి

హనుమకొండ, జూలై 18 : హనుమకొండ జులైవాడలోని పోస్ట్‌మెట్రిక్ బాలికల వసతి గృహాన్ని అంబేద్కర్ భవన్ ముందున్న కొత్త బిల్డింగ్‌లోకి మార్చాలని గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ ప్రావీణ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్, గిరిజన రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖ పీఎంహెచ్ బాలికల వసతి గృహం హనుమకొండ, పీఎంహెచ్ బాలికల వసతి గృహం వరంగల్ రెండూ ఒకే క్యాంపస్‌లో నడుస్తున్నాయని, వీటిల్లో దాదాపు 500 మంది విద్యార్థినులు ఉంటారని, కాలకృత్యాలు తీర్చుకోవడం, స్నానం చేయడానికి నీళ్లు సరిపోక చాలా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అరుణ్ నాయక్, శ్రీనివాస్ నాయక్, రోహిత్, ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ముగ్గురి అరెస్టు

శాయంపేట, జూలై 18 : గుడుంబాను తరలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసి రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గురువారం రూట్‌వాచ్ నిర్వహించి రెండు ద్విచక్ర వాహనాలు, 30 లీటర్ల గుడుంబాను పట్టుకున్నట్లు తెలిపారు. శాయంపేట మండలం సూర్యనాయక్ తండా నుంచి వసంతాపూర్ వెళ్తున్న జరుపుల లింగా నాయక్ ద్విచక్రవాహనంపై 20 లీటర్ల గుడుంబా తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. సంగెమ్ మండలం పల్లారిగూడ నుంచి గీసుకొండ మండలం ఊకల్‌కు బైక్‌పై గుడుంబా రవాణా చేస్తున్న గుగులోత్ సమ్మయ్య, గుగులోత్ ధర్మను అరెస్ట్ చేసి 10 లీటర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్సై జ్యోతి, హెచ్‌సీ లక్ష్మణాచారి, దిలీప్, అఖిల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హద్దుల తొలగింపు

వరంగల్, జూలై 18 : గ్రేటర్ పరిధిలోని 15వ డివిజన్ మొగిలిచర్లలోని అనధికార లే అవుట్ హద్దు రాళ్లను గ్రేటర్ టౌన్ ప్లానింగ్ అధికారులు డీఆర్ఎఫ్ సహకారంతో తొలగించారు. సర్వే నంబర్ 178/2సీ, 179/సీలో మూడు ఎకరాల విస్తీర్ణంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన లే అవుట్‌ను తొలగించామని ఏసీపీ ఖలీల్ తెలిపారు. టీపీబీవో ఖాజా షరీఫ్, చైన్ మెన్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణన చేపట్టాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

న్యూశాయంపేట, జూలై 18 : బీసీ కులగణన చేపట్టి రిజర్వేషన్లు పెంచిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హంటర్ రోడ్డులోని సత్యం కన్వెన్షన్ హాల్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వీ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన సమగ్ర కుల గణన యాత్ర సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలు అంటే బ్రిలియంట్ క్యాస్ట్ అని.. బీసీల లెక్కలు తీయమంటే ప్రభుత్వాలకు బాధ ఎందుకని ప్రశ్నించారు. శాసనసభ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోపు కులగణన చేస్తామన్నారని, ఇచ్చిన మాట ప్రకారం బీసీ కులగణన చేయాని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలోని రెండున్నర కోట్ల బీసీ సమాజం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ మాట్లాడుతూ.. తక్షణమే కాంగ్రెస్ సర్కార్ కులగణన ప్రాసెస్ మొదలు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యామ్ కుర్మా, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణి మంజరి పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఇతర అప్పుల కింద రుణమాఫీ డబ్బులు తీసుకోవద్దు
- బ్యాంకర్లకు కలెక్టర్ ప్రావీణ్య ఆదేశం

హనుమకొండ, జూలై 18 : రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ అమలు చేస్తున్నదని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు రుణమాఫీ డబ్బులు జమైతే ఇతర అప్పుల కింద ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోవద్దని బ్యాంకర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతుల రుణమాఫీకి సంబంధించిన ప్రభుత్వం జమ చేసే డబ్బులను ఇతర అప్పుల కింద బ్యాంకులు జమ చేసుకుంటే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రుణమాఫీ గురించి రైతుల సందేహాలు, తమ ఇబ్బందులను ఐటీ పోర్టల్ లేదా మండల స్థాయిలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాల వద్ద తెలుపవచ్చని పేర్కొన్నారు. ప్రతి అభ్యర్థనను సంబంధిత అధికారులు 30 రోజుల్లోపు పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి మండలంలో ఫిర్యాదుల కోసం ఒక అధికారిని నియమించాలని సూచించారు. పంటల విస్తీర్ణాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఏవో రవీందర్ సింగ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూంల తనిఖీ

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ తనిఖీ చేశారు. పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ భద్రత, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాలను పరిశీలించారు. ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ విద్యార్థులతో కలెక్టర్ ప్రావీణ్య

ప్రభుత్వ పాఠశాల సందర్శన

నయింనగర్ : వడ్డేపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. తరగతి గదుల్లో చేపట్టిన విద్యుత్, టాయిలెట్స్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందరికీ అందాయా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి ఏమైనా సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఇన్‌చార్జి డీఈవో వాసంతి, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

విద్యుత్ బిల్లులు యాప్‌తో చెల్లించండి

సాంకేతికతను వినియోగించుకోవాలి : సీఎండీ వరుణ్‌రెడ్డి

మనుమకొండ సబర్బన్, జూలై 18 :విద్యుత్ వినియోగదారులు నేరుగా ఈఆర్‌వో కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీజీఎన్‌పీడీసీఎల్.కామ్ వెబ్‌సైట్ ద్వారా బిల్లులు చెల్లించాలని సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. సర్కిల్‌కు నోడల్ అధికారులతో గురువారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆన్‌లైన్ పేమెంట్లకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ అంతరాయలను తగ్గించేందుకు రూపొందించిన నూతన సాంకేతిక వ్యవస్థను వినియోగించుకోవాలన్నారు. ఇన్‌చార్జి డైరెక్టర్లు అశోక్ కుమార్, మధుసూదన్, సదర్‌లాల్, తిరుపతిరెడ్డి, సీజీఎంలు తిరుమల్‌రావు, కిషన్, రాజుచౌహాన్, కేఎన్ గుట్ట, జీఎంలు గౌతంరెడ్డి, నాగప్రసాద్, వేణుబాబు, దేవేందర్, మాధవరావు, అన్నపూర్ణ పాల్గొన్నారు.

20లోగా హాస్టళ్లు ఖాళీ చేయాలి

హనుమకొండ చౌరస్తా, జూలై 18 : కేయూ పీజీ రెండో సంవత్సరం పరీక్షలు ముగిసిన విద్యార్థులు ఈ నెల 20లోగా హాస్టళ్లు ఖాళీ చేసి, గదుల తాళాలు కేర్ టేకర్‌కు అప్పగించాలని యూనివర్సిటీ హాస్టళ్ల డైరెక్టర్ ఎల్‌పీ రాజ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పాటించని వారి గదులకు తాళాలు వేస్తామని, తర్వాత పరిణామాలకు సిబ్బంది బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

జీఎంహెచ్ ఎదుట ఆందోళన చేస్తున్న బాధితులు

కొడుకు పుడితే మృతి చెందిన పాపనిచ్చారు..

హనుమకొండ జీఎంహెచ్ ఎదుట బాధితుల ఆందోళన

హనుమకొండ చౌరస్తా, జూలై 18: కొడుకు పుడితే చనిపోయిన పాపను ఇచ్చారని ఆరోపిస్తూ గురువారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి(జీఎంహెచ్) ఎదుట బాధితులు ఆందోళనకు దిగారు. బాధితులు, వారి కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా చిల్పూరు మండలం మల్కాపూర్‌కు చెందిన కలకొల్లు సాంబరాజు భార్య అనూషకు పురిటినొప్పులు రాగా ఈనెల 17న హనుమకొండలోని జీఎంహెచ్‌కు తీసుకువచ్చారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఇంకా డెలివరీకి సమయం పడుతుందని చెప్పారు. గురువారం పెద్ద డాక్టర్లు చెక్ చేసి లోపల బేబీ తిరగడంలేదని, వెంటనే సర్జరీ చేస్తామని తీసుకెళ్లి చనిపోయిన పాపను తీసుకువచ్చి ఇచ్చారని, పాప పుడితే ఎలాంటి ట్యాగ్ వేయలేదని ఆరోపించారు. కొడుకు పుడితే మార్చి ఎవరికీ చెప్పకుండా వైద్యులు, సిబ్బంది కలిసి చనిపోయిన పాపను ఇచ్చారని ఆరోపిస్తూ అనూష భర్త సాంబరాజు, కుటుంబసభ్యులు దవాఖాన ఎదుట ఆందోళన చేపట్టారు. వైద్యులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏడు సంవత్సరాలకు బాబు పుడితే చనిపోయిన పాపను ఇచ్చారని సాంబరాజు బోరున విలపించాడు. విషయం తెలుసుకున్న హనుమకొండ పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళన చేస్తున్న వారిని అడ్డుకున్నారు. ఈ విషయమై ఆస్పత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మిని వివరణ కోరగా లోపల బేబీ చనిపోయిందని ముందే కుటుంబ సభ్యులకు చెప్పి వారి సంతకాలు కూడా తీసుకున్నామని చెప్పారు. బాబు పుడితే పాప అని ఎందుకు చెప్తామని సమాధానం ఇచ్చారు.

హనుమకొండ అంబేద్కర్ సెంటర్ వద్ద వర్షంలో పోతున్న వాహనదారుడు

నగరంలో జోరు వాన

భయాందోళనలో లోతట్టు ప్రాంతాల ప్రజలు

వరంగల్, జూలై 18 : నగరంలో జోరు వాన కురిసింది. గురువారం సాయంత్రం నుంచి మొదలైన వాన అర్ధరాత్రి వరకు కురిసింది. నగరంలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులు వరద నీటితో నిండిపోయాయి. సాయంత్రం పనులపై బయటికి వచ్చిన ప్రజలు వానతో ఇబ్బందులకు గురయ్యారు. ద్విచక్ర వాహనదారులు గొడుగులు పట్టుకుని వాహనాలు నడుపుతూ అవస్థలు పడ్డారు. పద్మాక్షి దేవాలయం వద్ద అసంపూర్తిగా వదిలివేసిన స్మార్ట్‌రోడ్డు వరద నీటితో మునిగిపోయింది.

బల్దియాలో కంట్రోల్ రూం..

వర్షాల నేపథ్యంలో బల్దియా కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. టోల్ ఫ్రీ నంబర్లు 1800 425 1980, 9701999645 ఏర్పాటు చేశారు. 24 గంటలు కంట్రోల్ రూమ్ పని చేస్తుందని బల్దియా అధికారులు తెలిపారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలి

సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా

కమలాపూర్, జులై 18 : గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పంపిణీ చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా చేశారు. ఎంతో మంది పేదలు ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పేదలకు వెంటనే నివేశన స్థలాలతో పాటు ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ వెంటనే ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఇన్‌చార్జి తహసీల్దార్ శోభారాణికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు, ధర్ముల రామ్మూర్తి, నకీర్త ఓదెలు, శంకర్, లచ్చన్న, శిరీష తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

■ ఎస్సై కొంక అశోక్ ■ విద్యా సామగ్రి అందజేత

దామెర, జూలై 18 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన 118మంది విద్యార్థులకు ఖమ్మం సీఐ వడ్డేపల్లి మురళి రెండు వాటర్ డిస్పెన్సర్లు, టై, బెల్ట్, ఐడీ కార్డులను పంపించగా ఆయన తండ్రి వడ్డేపల్లి బాబు ఆధ్వర్యంలో ఎస్సై కొంక అశోక్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే పట్టుదలతో చదవాలన్నారు. మాజీ ఎంపీటీసీ పోలం కృపాకర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బత్తిని రాజుయాదవ్, కందాల శ్రీకాంత్‌గౌడ్, ఆలేటి సునీల్‌కుమార్, కత్తుల రేణుక, గూడూరు రాధిక, హెచ్ఎం రాజేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.